# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 267 పేజీలు - 6 ఆదివారం 18 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్డు, మెట్రో కనెక్టివిటీ




● ఫ్యూచర్ సిటీకి రోడ్లు, మెట్రో కనెక్టివిటీపై అధికారులతో చర్చించిన సిఎం రేవంత్
● ఔటర్ టు ఆర్ఆర్ఆర్ వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డు మ్యాప్ తయారు చేయాలి
● కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి
● అధికారుల సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై సిఎం రేవంత్ అధికారులతో చర్చించారు. ఈ రూట్ మ్యాప్ గురిం చి అధికారులు సిఎంకు వివరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేం దర్ రెడ్డిలు పాల్గొన్నారు. 'ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై' జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్‌పై ముఖ్యమ్ంర రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డు మ్యాప్ తయారు చేయాలని అధికారులకు సిఎం రేవంత్ సూచించారు.ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్లను అభివృద్ధి చేసేం దుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ అధికా రులను ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సిఎం సూచించారు. రోడ్డు, మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపై అధికారులు సమన్వ యంతో పని చేయాలని సిఎం అధికారులతో పేర్కొన్నారు వీలైనం త త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేయాల ని, యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

## 35 ఏళ్ల వరకు బీజేపీని ఎవరూ తాకలేరు: అమిత్ షా



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు 17:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బీజేపీ పదాధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జేపీ నడ్డాతో పాటు అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ.. దేశంలో మరో 25 ఏళ్ల పాటు బీజేపీదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. మరో 35 ఏళ్ల పాటు ఎవరూ తాకలేరు అని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అయినా అధికారంలోకి రాగల సత్తా ఇప్పుడు బీజేపీ ఉందని అన్నారు. అంతకుముందు అమిత్ షాతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు.



## చట్టాలను గౌరవించే వ్యక్తిని.. మహిళా కమిషన్ ఎదుట హాజరవుతా.. : కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణ మహిళా కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగతాల వివరాలను కమిషన్‌కు అందజేస్తానని చెప్పారు. తాను బహిరంగ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. మా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం, నేతలు వ్యాఖ్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను చట్టాలను గౌరవించే వ్యక్తినని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.


## రాజీనామా చేసే ప్రసక్తే లేదు : కర్నాటక సీఎం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** రాజీనామా చేసే ప్రసక్తే లేదని కర్నాటక సీఎం సిద్దరామయ్య తెలిపారు. భూ కుంభకోణం కేసులో సీఎం సిద్దరామయ్యను విచారించేందుకు గవర్నర్ గెహ్లాట్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.మైసూరు లేఅవుట్లో జరిగిన అవకతవకలపై సిద్దరామయ్యపై ఆరోపణలు వచ్చాయి. తాను ఏమీ తప్పు చేయలేదని, అందుకే రాజీనామా చేయడం లేదని సిద్దరామయ్య తెలిపారు. గవర్నర్ నిర్ణయం రాజ్యాంగం, చట్టానికి వ్యతిరేకంగా ఉందన్నారు. కోర్టులో తనను విచారిస్తారని, ఆ సమస్యను న్యాయంగానే పోరాడనున్నట్లు సీఎం చెప్పారు.ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద కుట్ర జరుగుతున్నట్లు సీఎం సిద్దరామయ్య ఆరోపించారు. బీజేపీ ఇలాంటి ట్రిక్కులు ప్లే చేస్తోందని, ఢిల్లీ.. జార?ండ్ రాష్ట్రాల్లో ఇలాగే జరిగిందన్నారు. కర్నాటకలో కూడా ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం, బీజేపీ, జేడీఎస్ ఈ కుట్రలో భాగస్వామ్యం అయినట్లు తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ తనతో ఉన్నదని, క్యాబినెట్తో పాటు సర్కారు తనతోనే ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్సభ, రాజ్యసభ సభ్యులు కూడా తన వైపే ఉన్నట్లు చెప్పారు. రాజ్భవన్ను ఓ రాజకీయ పావుగా వాడుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేతుల్లో గవర్నర్ ఓ తోలుబొమ్మలా వ్యవహరిస్తున్నట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు.

## దసరా నుంచి స్కిల్ యూనివర్సిటీలో బోధన : సీఎస్ శాంతికుమారి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దసరా నుంచి కోర్సులు ప్రారంభించ నున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు.ప్రాథమికంగా ఆరు కోర్సులను ప్రారంభిస్తామని, ఆ తర్వాత క్రమంగా దాదాపు 20 కోర్సులను అందుబాటులోకి తెస్తామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై ఈరోజు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ శాశ్వత భవన నిర్మాణం జరిగే వరకు తాత్కాలిక భవనంలో తరగతులను నిర్వహిస్తామన్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, నాక్ లేదా నిథమ్ కాలేజీల్లో తరగతులను నిర్వహిస్తామన్నారు. తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను ప్రారంభిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో



దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. డాక్టర్ రెడ్డీస్, అదానీ, సీఐఐ వంటి ప్రముఖ కంపెనీలు భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీలు పలు విభాగాలలో శిక్షణ ఇస్తాయన్నారు.



## సిద్ధిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

**తొలి అక్షరం/సిద్దిపేట:ఆగస్టు 17:** సిద్ధిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి కాంగ్రెస్ గుండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టి, ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణ మైన విషయమని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండి పడ్డారు. ఈ దాడి పట్ల తన ట్విట్టర్ లో హరీష్ రావు రెండు వీడియోలను పోస్టు చేశారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసు లే దుండగులను రక్షించడం మరింత శోచనీయమని ధ్వజమె త్తారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనమని చురకలంటించారు. ఈ ఘటనపై డిజిపి చర్యలు తీసుకోవాలని హరీష్ డిమాండ్ చేశారు.

## మట్టి వినాయకులనే పూజించండి



2లో

## మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

● సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై భట్టి సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించా లన్నారు. ఇందుకు అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించు కోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్‌లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని విక్రమార్కకు వివరించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్‌లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని భట్టి ఆరా తీశారు. సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ పాల్గొన్నారు.

## కమిటీ ఏర్పాటు చేస్తాం... సమ్మె విరమించండి: కేంద్రం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:ఆగస్టు 17:** కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసన సాగిస్తున్న వైద్యులు తక్షణం సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన




చేసింది.దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, వంటి వ్యాధులు ప్రబలు తున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు భారత వైద్య సంఘం (ఐఎంఎ) ప్రకటించడంతో దేశంలో అన్ని ఆస్పత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

## 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు

**- విదేశీ పర్యటనపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పెట్టుబడుల ద్వారా 30,750 ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. 'దక్షిణ కొరియాలో దాదాపు 12 సంస్థలతో చర్చలు జరిపాం. ఏఐ, ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై చర్చించాం. మూసీ పునరుజ్జీవం కోసం కొన్ని అధ్యయనాలు చేశాం. మూసీ సుందరీకరణపై ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడితో చర్చించాం. రాష్ట్రంలో బయోడిజైర్ సిటీని ఏర్పాటు చేయాలని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని కోరాం' అని మంత్రి తెలిపారు.

## మంత్రి జూపల్లి కారుపై కాంగ్రెస్ వర్గాల దాడి

**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల్,ఆగస్టు 17:** మంత్రి జూపల్లి కృష్ణారావు కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. జూపల్లి డౌన్ డౌన్ అంటూ నిరసన తెలిపారు. గద్వాల జిల్లాలో రిజర్వాయర్ల పరిశీలనకు వెళ్తున్న జూపల్లి కృష్ణారావు కారును సరిత వర్గీయులు అడ్డుకొని రాళ్లతో దాడికి దిగారు. బిఆర్ఎస్ ఎంఎల్ఏ బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు నిరసనగా దాడి చేశారు. సరిత తిరుపతయ్య ఇంటికి మంత్రి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేయడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మధ్య లోనే కారు దిగి తన ఇంటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## సీఎం రేవంత్‌తో మంత్రి పొన్నం భేటీ..



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పెట్టుబడుల కోసం అమెరికా, కొరియా పర్యటన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు.

## రుణమాఫీ కాని వారి కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్..




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణ ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆగస్టు 15న విడుదల చేసిన మూడో విడతలో రూ.2 లక్షల రుణమాఫీ చేశారు. అయితే, రుణమాఫీ కాలేదని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి శుభవార్త అందించింది.అర్హత ఉన్నా.. రుణమాఫీ కోసం కాని రైతులకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఆధార్‌లో తప్పులుంటే.. ఆధార్‌కు బదులుగా ఓటరు లేదా రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌ను పరిగణనలోకి తీసుకోనున్నట్టు తెలిపింది. రేషన్ కార్డు లేకపోతే రైతుల కుటుంబాలకు సర్వే నిర్వహిస్తామన్నారు. బ్యాంక్ ఖాతాలో వ్యత్యాసాలను సరిచేయడానికి ఆధార్, పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. అసలు, వడ్డీ లెక్కలు సరిపోకపోతే ఇంటింటికీ వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి కొత్త మార్గదర్శకాలు జారీ చేస్తామని కాంగ్రెస్ ట్వీట్ చేసింది.

### కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్..

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఎర్రవల్లిలోని తన నివాసంలో కలిసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# రాహుల్ ప్రధాని కావడం తథ్యం

**- ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా తీసుకెళ్లాలి - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు**



**తొలి అక్షరం/సూర్యాపేట,ఆగస్టు 17:** 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# మట్టి వినాయకులనే పూజించండి

**- పర్యావరణ పరిరక్షణకు పాటుడపదాం**

**- అధికారులతో చవితి నిమజ్జనం, ఏర్పాట్లపై సమీక్ష**

**- లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తామని పొన్నం హామీ**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 17:** వినాయక చవితి ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. వినాయక చవితి, వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ విభాగాల అధినేతలతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్ల గురించి చర్చించామని మీడియాకు వివరించారు. వినాయక చవితి సందర్భంగా గతంలో లోపాలు జరిగాయని, ఆ లోటుపాట్లు లేకుండా ఈ సారి నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బోనాల పండగను ఘనంగా నిర్వహించామని.. అదేవిధంగా వినాయక చవితి పండగ, నిమజ్జనం జరిపిస్తామని వివరించారు. వినాయక చవితి, నిమజ్జనానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు, గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో వారం రోజుల్లో సమావేశం అవుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ముంబై అని వివరించారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు పేరు ఉందన్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేలా వినాయక చవితి, నిమజ్జనం జరిగేలా చూస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వినాయక చవితిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అయ్యేలా చేస్తామని వెల్లడించారు. అందరిని కలుపుకొని పండుగను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎక్కడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారంతా పోలీసులకు వివరాలు అందచేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలు పెట్టాలని మండపాల నిర్వాహకులకు మంత్రి సూచనలు చేశారు. హీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుంచి మట్టి విగ్రహాల పంపిణీపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి తో పాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లో జరుగుతోంది. ఖైరతాబాద్ మహా గణపతి సహా ఇతర వినాయకుల నిమజ్జనం ఇక్కడే చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో భారీ గణనాథులను రూపొందిస్తారు. ఇప్పటికే సాగర్ కలుషితం అయ్యింది. వినాయక నిమజ్జనం నేపథ్యంలో మరింత కలుషితం అవుతోందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. సాగర్‌లో నిమజ్జనానికి గతంలో కోర్టు అనుమతించలేదు. ఇప్పటికిప్పుడు నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం కష్టం అవుతోందని చెప్పడంతో గత ఏడాది అవకాశం కల్పించారు. వినాయక నిమజ్జనంపై ఈ సారి హైకోర్టు ధర్మాసనం ఏ విధంగా స్పందించనుందో చూడాలి. నిమజ్జనానికి సంబంధించి హైకోర్టు ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మరికొద్దిరోజుల్లో వినాయక చవితి రాబోతోంది. గణెళిషుడి పండగంటే అందరికీ ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. చిన్న వినాయకుడి విగ్రహాల నుంచి భారీ వినాయక విగ్రహాలతో కూడిన మండపాలను వాడ వాడలా ఏర్పాటు చేస్తుంటారు యువత. గణపతి బప్పా మోరియా అంటూ చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సవాంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తుంటారు. ఈ క్రమంలో గణెళిష్ ఉత్సవాలు (ఉజీని।బఠ ÷బి।బబితిలజీ) రాబోతున్న తరుణంలో శనివారం నాడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో (అనీపపజీనిట అనీనిబిసనీ అ।నిబి।స,) ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## తుంగభద్ర 19వ గేటు బిగింపు పూర్తి

**- యుద్ధప్రాతిపదికన పూర్తిచేసిన నిపుణులు**

**- బృందాన్ని అభినందించిన మంత్రి నిమ్మల**



**తొలి అక్షరం/కర్నూలు,ఆగస్టు 17:** తుంగభద్ర డ్యామ్ దగ్గర 19వ తాత్కాలిక గేటు బిగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండు, మూడవ ఎలిమెంట్‌లు ఇంజనీర్లు అమర్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... తుంగభద్ర డ్యామ్ కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ 60లీ4 మొదటి బిట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నిపుణుల శ్రమ ఫలించిందన్నారు. చరిత్రలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో స్టాప్ లాగ్ గేటును ఏర్పాటు చేసిన పక్రియ ఇది మొదటిసారన్నారు. గల్లంతైన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. పనులు చేపట్టిన 24 గంటలలోపే 5 బ్లాక్‌ల్లో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అధికారులు విజయవంతంగా అమర్చారు. 4 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పుతో స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అమర్చి వృథాగా పోతున్న నీటిని పూర్తిగా అడ్డుకున్నారు. తుంగభద్ర బోర్డు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అధికారులు ఉమ్మడి కృషి ఫలితంగా డ్యామ్‌లోని నీటిని వృథాగా వెళ్లకుండా అడ్డుకున్నారు. డ్యాంల గేట్లు తయారీలో నైపుణ్యం ఉన్న సాగునీటి నిపుణులు కన్నయ్య నాయుడు ఈ బృందానికి నాయకత్వం వహించారు.తుంగభద్ర నుంచి గత నాలుగు రోజులుగా 45 టీఎంసీల నీరు కిందకు వృథాగా వెళ్లింది. మరింత నీరు దిగువకు పోకుండా యుద్ధప్రాతిపదికన రెండు ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవడంలో సఫలమయ్యారు. స్టాప్‌లాగ్ నిర్మాణ ఖర్చుల కోసం రూ. 5 కోట్ల నిధుల వినియోగానికి తుంగభద్ర పాలకమండలి అనుమతి ఇచ్చిందని అధికారులు తెలిపారు. మిగిలిన నాలుగు బిట్‌ల అమరిక పూర్తయితే 70 టీఎంసీల నీటిని సముద్రంపాలు కాకుండా కాపాడుకోగలుగుతామన్నారు. తుంగభద్ర గేటు మరమ్మతులను విజయవంతంగా పూర్తి చేసే నిపుణుల రిస్క్ టీంకు సారథ్యం వహించేలా అత్యంత నిపుణత కలిగిన కన్నమ నాయుడుకు బాధ్యతలు అప్పగించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుకు నిదర్శనమని మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. మూడు రోజుల క్రితమే తుంగభద్ర జలాశయంలో తుంగభద్ర జలాశయంలో గల్లంతైన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటుకు పనులు మొదలయ్యాయి. తుంగభద్ర 19వ నెంబర్ గేట్ వద్ద డ్యామ్ వద్ద అధికారులు పూజలు చేసి పనులను మొదలుపెట్టారు. కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో జలాశయ అధికారులు కొట్టుకుపోయిన గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటును అమర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఈనెల 10న రాత్రి డ్యామ్ 19వ గేటును ఎత్తుతుండగా చైన్‌లింక్ తెగిపోవడమే ఇందుకు కారణం. ఆ గేటు వద్ద వరద ప్రవాహ ఉధృతి పెరిగి ప్రాజెక్టుకు మరింత ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకు మిగిలిన 32 గేట్లను 2 నుంచి 3 అడుగుల మేర ఎత్తి 1.10 లక్షల క్యూసెక్కుల మేర అధికారులు విడుదల చేశారు.

## ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం రిమోట్ రెఫరెన్సింగ్ విధానం

**- పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, ఆర్టీసీ భూముల సంరక్షణకు చర్యలు**

**- దశల వారీగా ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు సహా ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం చర్యలు**

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్:ఆగస్టు 17:** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల భూములు, ఇతర స్థిరాస్తులను జియో రెఫరెన్సింగ్ మ్యాపింగ్ ద్వారా సంరక్షించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి వెల్లడించారు. శనివారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ రిమోట్ ఏజెన్సీ సెంటర్ (టీజీ రాక్) సంస్థ కార్యక్రమాలను ఉన్నతాధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల భూములు, ఇతర స్థిరాస్తులు నిరంతరంగా దురాక్రమనకు గురవుతున్నాయని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూముల సంరక్షణ ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) భూములు, ఇతర స్థిరాస్తుల సంరక్షణ కోసం జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు, ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం ఇదే విధానాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ప్రభుత్వ భూముల జోలికి ఎవరూ రాలేని పరిస్థితిని తీసుకుని వచ్చేందుకే జియో రిఫరెన్సింగ్ పద్ధతిని అనుసరిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరైనా వస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. జిహెచ్ఎంసి పరిధిలో స్థిరాస్తుల వివరాల సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యత అప్పగించ వద్దన్న విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. అటవీ శాఖలో మొక్కల సంరక్షణ కోసం వినియోగించే జియో టాకింగ్ బాధ్యతలను ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు అప్పగించాలని, ఈ విషయాన్ని పిసిసిఎఫ్ డోబ్రియాల్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.



## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోస



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు17:** చెన్నారావుపేట మండల కేంద్రము లోని హైస్కూల్లో 1994-95 వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న బాకీ సుధాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబానికి తనతో చదువుకున్న స్నేహితులందరూ కలిసి రూ.25,500 తన భార్య కుమారులకు అందించడం జరిగింది. ఎర్ర రవీందర్,మన్నెం వీరేందర్ రెడ్డి, కత్తి కుమారస్వామి,అనుముల సుధాకర్,పాలకుర్తి వెంకటేశ్వర్లు, పెండ్యాల యాద గిరి,చింతకాయల మహేందర్,ఖాజా పాషా,ముత్యం లక్ష్మణ్,తోట రవి, గొడిశాల విజేందర్,గూడ రవీందర్,ఎండి రఫీ,ఉస్మాన్ పాష,లక్కిడి కొమురయ్య,గోపు కరుణాకర్ రెడ్డి, నాంపల్లి కుమార్,చెలుకలపల్లి నరసింహస్వామి రాకమ్ కరుణాక ర్,కరెడ్ల రాజు,అన్న మహేష్,బొజ్జ పద్మ,వలస సుజాత,ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పి.వాహిని



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు17:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలానికి శనివారం నూతన మండల వ్యవసా య అధికారిగా పి.వాహిని బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం నుండి బదిలీపై దంతాలపల్లి మండలానికి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## నెట్టింట్లో చెక్కర్లు కొడుతున్న వీడియో




**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు17:** పుట్టగానే తొలిసారిగా తమ కొడుకుని ఇంట్లోకి ఆహ్వానం పలికే ఒక వీడియో నెట్టింట్లో లో చెక్కర్లు కొడుతుంది.హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను, దేశభక్తిని,చిన్నప్పటి నుండే పాటించేలా చిత్రీకరించిన వీడియో అందరినీ ఆకర్షిస్తుంది.అవ్యన్ రాజ్ యూట్యూబ్ ఛానల్ నుండి సనాతన ఎంట్రీ తో వచ్చిన ఈ వీడియో వైరల్ గా మారింది.ఈ కాలంలో పాశ్చాత్య సంస్కృతికి ప్రాధాన్యతను ఇచ్చే వీడియోలే ఎక్కువగా వస్తున్న తరుణంలో ఇలాంటి వీడియో రావడం అద్భుతమని నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు.

## నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం కలిస్తే దేశానికి రక్ష



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ నర్సింహులపేట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ప్రచరక్ కుమార స్వామి,అంజనేలు మాట్లాడుతూ....నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం కలిస్తే దేశానికి రక్ష అంటూ హితవు పలికారు.రాఖీ పండగ రాగానే పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన చెల్లెళ్లు అన్నలకు,తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఈ బంధం జన్మజన్మలు కొనసాగాలని ఆశీర్వాదం పొందాలని ఆయన చెప్పుక వచ్చారు. మండలంలో వివిధ పాఠశాలలు,కళాశాలల విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి తిలకం దిద్ది మిఠాయిలను ఇచ్చి రాఖీ వేడుకలను జరుపుకున్నారు.చిన్నారులు కూడా ఒక రికొక్కరు రాఖీని కట్టుకొని తమ అనుబంధాన్ని చాటారు.విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని సోదర భావాన్ని పెంపొందించుకునే విధంగా అధ్యాపకులు ప్రోత్సహించారు.


## నూతన ఎస్సైని కలిసిన మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** నర్సింహులపేటకు నూతన ఎస్సై గా వచ్చిన సురేష్ ను బిఆర్ఎస్ పార్టీ మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గూగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలు నాయక్, కాలు నాయక్ తదితరులు ఉన్నారు.



# రావికుంట చెరువు మత్తడి ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**- సమాచార పరిరక్షణ హక్కుచట్ట జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు17:** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామము రావికుంట చెరువు సర్వేనెంబర్ 110 గల భూమి 23 ఎకరాల 15 గుంటల భూమి గత కొన్ని సంవత్సరాల నుండి హైకోర్టు యందు లోకాయుక్త కోర్టు కేసు ఉన్నప్పటికీ ఆ తీర్పు వచ్చేలోపు చెరువు శికం లో ఉన్న భూములు అక్రమంగా పట్టాలు చేసుకున్నదే కాకుండా నీరు నిలువ లేకుండా చేసి పంట సాగుకు అనుకూలంగా గత కొన్ని సంవత్సరాల నుండి చెరువులో శిఖం భూమిలో ఎత్తు మల్లు చేసుకుంటూ 23 ఎకరాల భూమిని రెండు ఎకరాలకు అన్యాక్రాంతం చేయడం జరిగింది. విషయంపై ఎమ్మార్వో తక్షణమే స్పందించి పూర్తి విచారణ చేపట్టి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఈ అక్రమాల కు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్య లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఆర్డిఓ కార్యాలయం సమాచార హక్కుచట్టం ద్వారా ప్రభుత్వానికి విన్న విన్నవించడానికి సెక్షన్ 2(జె)(1) ప్రకారం వారికి ఒకే ఎకరంపై రెండు సర్వే నెంబర్లు ఎలా వచ్చాయి ? ఏ అధికారి చేశాడు? చెరువు శిఖం భూమిని పట్టా భూమిని అక్రమంగా చేసిందే కాకుండా చెరువులో ఉన్న చేపలను నీటిని ఆ చెరువుపై గ్రామంలో ఉన్న రైతులు మత్స్యశాఖ 100 కుటుంబాలు ఆ చెరువుపై ఆధార పడుతూ జీవనం గడుపుతున్న వారి పై పట్టించుకునే నాధుడే కరువైనట్టు అక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒకపక్క ప్రభుత్వ భూములను కాపాడడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను అక్రమాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు చేపట్టినప్పటికీ అనేకమంది ఎమ్మా ర్వోల ను ఆర్డిఓల ను అక్రమంగా పట్టాలు చేసిన వారిపై సస్పెన్స్ వేటు జైలు శిక్షలు హైకోర్టు సుప్రీం కోర్టులో వేసినప్పటికీ వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారులను తక్షణమే శిక్షలు విధించాలని కాట కుమారస్వా మి కోరుకుంటున్న ముదిరాజ్ సంఘం.

# దూర విద్యా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**- నోడల్ ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రావు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2024- 25 విద్యా సంవత్సరం పదవ తరగతి,ఇంటర్మీడియట్ లలో ప్రవేశాలు పొందేందుకు ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా పరిషత్ పాఠశాల నోడల్ ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రావు శనివారం ఆయన ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ...పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో ప్రవేశాలు పొందేందుకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మధ్యలో బడి మానివేసిన విద్యార్థులకు మంచి అవకాశమని, ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవచ్చని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రెగ్యులర్ విద్య పూర్తి చేసిన ఉత్తీర్ణులైన వారితో సమానంగా విద్యా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పూర్తి వివరాలకు కోఆర్డినేటర్ శేఖర్ 9948007849 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పెను దుమారం లేపుతున్న ఫ్లెక్సీల గొడవ

**- క్యాడర్‌లో గ్రూపు తగాదాలు - నాయకుల నడుమ కుదరని సయోధ్య - పార్టీ మార్పును కోరుతున్న కార్యకర్తలు - కొన్ని మండలాలలో కార్యకర్తల గొడవలు - పెక్సీలే కారణమా**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** ఏళ్ల తరబడిగా ఉన్న పోరు,కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నాయకులు గ్రూపులుగా విడిపోయి గొడవలకు దిగుతున్నారని పలువురు వాపోతున్నారు.స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నర్సింహులపేట కాంగ్రెస్ లో మరోమారు లుకలుకలు బహిర్గతమయ్యాయి. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో మార్పును కోరుతూ ప్రజలు "కాంగ్రెస్ పార్టీ" కి అధికారాన్ని కట్టబెట్టారు. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజికవర్గంలోని నర్సింహులపేట మండలంలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రూపులో గొడవలు జరగడం చర్చనీయాంశమైంది. మండలంలోని బొజ్జన్నపేట, పడమటిగూడెం, నర్సింహులపేట గ్రామాలలో ఆదివారం బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సొంత ఖర్చులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ లో పోరు మరోమారు బహిర్గతమైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పై స్థాయి నేతలంతా పైపైనే కలిసినట్టుగా కలరింగ్ ఇస్తున్నట్టే, కిందున్న పార్టీ శ్రేణులు కూడా పైకి హాయ్.. హాయ్.. లోపల మాత్రం నీతో నాకేంటోయ్.అన్న తీరుగానే వ్యవహారిస్తున్నారు.నేతలు పైకి కలిసినట్టు.. కాంగ్రెస్ క్యాడర్ మాత్రం గ్రూపులుగా ఏర్పడి ఇరువర్గాల వారు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదంతా పార్టీలో ఓటెద్దు పోకడలే కారణమని తెలుస్తోంది. అంతే కాకుండా నర్సింహులపేట మండలంలో సైతం నాయకుల మధ్య మనస్పర్థలతో గత కొంతకాలంగా సాగుతుందని తెలుస్తోంది. నర్సింహులపేట మండల కాంగ్రెస్ లో మొదలైన అంతర్గత కలహాలు జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ లో ఫ్లెక్సీల గొడవలు జరగడం చర్చనీయాంశమైంది. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ బోనాల పండుగ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరౌతరని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ ఫ్లెక్సీల రగడ కారణంగా ఆయన రాలేక పోయారని సమాచారం. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. గతంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్.. కాంగ్రెస్ నాయకులను సముదాయించినా తీరు మరకపోడం గమన్హారం. కాంగ్రెస్‌లో మెజార్టీ సభ్యులు మండల పార్టీ మార్పును కోరుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ నాయకులను గాడిలో పెట్టకుంటే మరిన్ని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పార్టీ కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పార్టీలోని అంతర్యుద్ధం కారణంగా వచ్చే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతోందని రాజకీయ వర్గాల్లో చర్చనడుస్తోంది.



# మానవ జీవితంలో ప్రతి సంఘటనను అనునిత్యం గుర్తు చేసేది ఫోటోగ్రఫీ

**- పరిగెత్తే కాలాన్ని బంధించగల శక్తి ఫోటోగ్రఫీ గా ఉంది**

**- ఒక్క ఛాయాచిత్రం 1000 పదాలకు సమాధానం**

**- ఫోటోగ్రఫీ మీద మక్కువతో ఎన్నో విజయాలు....షైక్ మైనుద్దీన్**








**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు17:** మానవ జీవితంలో గడచిన కాలంలో ఎన్నో మధురాను స్మృతులు ఉంటాయి ప్రతి ఒక్కటి కళ్ళ ముందు కదలాడుతాయి గడచిన కాలాన్ని వాస్తవ రూపాన్ని గుర్తు చేసేది ఫోటోగ్రఫీ ఎంతో పవిత్రమైన వృత్తి ఎంతో వేగవంతంగా మారుతున్న ప్రస్తుత సమాజంలో అంతే విధంగా టెక్నాలజీ వృద్ధి చెందుకుంటూ ఫోటో కెమెరా ని ఆధారంగా చేసుకుని సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయి ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోన్ ఉందంటే ఒక కెమెరా ని ఆధారంగా చేసుకొని శాస్త్రవేత్తలు రూపొందించిన సెల్ ఫోన్ ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది.అంతే విధంగా కొంతమంది చెడు అలవాట్లకు గురవుతున్నారు. ఏదేమైనా కెమెరాతో ఏర్పడిన సెల్ ఫోన్ ఇప్పుడు అదే కెమెరా వృత్తిని ఎంచుకొని మండల పరిధిలోని జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ మైనుద్దీన్ ఎన్నో హృదయ స్పందనను తట్టే ఛాయా చిత్రాలను తీసి ఎన్నో బహుమతులు అందుకున్నాడు.తెలుగు రాష్ట్రాలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం రోజు ఫోటోగ్రఫీ వృత్తి నైపుణ్య ప్రదర్శనలో తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 100 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని విలక్షణమైన ఫోటోలు తియ్యగా షైక్ మైనుద్దీన్ తెలుగు రాష్ట్రాలలో ద్వితీయ బహుమతిని సొంతం చేసుకున్నారు.ఈ బహుమతి పొందినందుకు మండల ఫోటోగ్రాఫర్లు మండల ప్రజలు ఆయనకు ఎంతో ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తనిఖీలు శూన్యం..ఆర్ఎంపీల ఇష్టారాజ్యం

**- తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఆర్ఎంపీల బ్లాక్ దందా**


**- దొరక్కపోతే శంకర్ దాదా ఎంబిబిఎస్‌లే**

**- అనుమతులు లేని క్లినిక్ లో పడకలు ఏర్పాటు**

**- నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు**

**- యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ తో ఆర్ఎంపిల చెలగాటం**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు17:** వైద్యులను దేవునితో పోలుస్తారు అలాంటి వైద్య వృత్తిని కొందరు ఆర్ఎంపీ లు మచ్చుతెస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని వైద్యం పేరుతో అడ్డంగా దోచుకుంటున్నారు.తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఆర్ఎంపీలు వైద్యం చేస్తుండగా మరికొందరు అనుమతులు లేకుండా క్లీనిక్‌లు నిర్వహిస్తున్నారు.అంతేకాకుండా ల్యాబ్‌లను, పడకలను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. కానీ ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.అయినప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. **విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం:** కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే.స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రోగులకు ఇస్తుండడం ఆందోళన కలిగిస్తుంది.అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. **అర్హతకు మించిన వైద్యం:** ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇలాంటి శంకర్ దాదా ఎంబీబీఎస్‌లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.



# బాధ్యతలు స్వీకరించిన ఏవో వినయ్ కుమార్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** నర్సింహులపేట మండల నూతన మండల వ్యవసాయ అధికారి గా వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. రావడం జరిగింది. ఖమ్మం ఏఓ టెక్ గా విధులు నిర్వార్తించి బదిలీ పై నర్సింహులపేట కు శనివారం వచ్చారు.అనంతరం ఏవో మాట్లాడుతూ...రైతులు ఏమైనా సమస్యలు ఉంటే రైతులకు అందుబాటులో ఉంటా అని తెలిపారు.

# ఆపద వస్తే" 100"కి డైల్ చేయండి

**- యువత వ్యసనాలకు ఆకర్షితులు కావద్దు: ఎస్సై చిర్ర రమేష్ బాబు**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు17:** ఆపద సమయంలో 100 కి డయాల్ చేయాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు.శనివారం మండలంలోని రామన్న గూడెం గ్రామంలో జరిగిన సైబర్ క్రైమ్ కార్నర్ నేరాల పట్ల యువతకు గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ.... చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా క్రమశిక్షణతో సమాజంలో మెలగాలని,సిగరెట్ మద్యం,మాదక ద్రవ్యాల వంటి చెడు అలవాట్ల కు దూరంగా వుండాలన్నారు.ఈవ్ టీచింగ్ కు పాల్పడవద్దని ఎవరైనా వేధింపులకు గురిచేసిన ఆరిచితులనుండి కాల్స్ వచ్చి వెంటాడిన వెంటనే తమకు గానీ 100 డాయల్ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.సమాజంలో క్రమశిక్షణతో మెలగి గ్రామాభివృద్ధికి తోడ్పడలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన ఎస్సై సురేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** నర్సింహులపేట ఎస్సై ఏం.సురేష్ శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మర్యాదపూర్వకముగా కలిశారు.

# 19న శ్రీ సంతోషి మాత జన్మదినోత్సవ వేడుక

**తొలి అక్షరం/నర్సంపేట,ఆగస్టు17:** స్థానిక సర్వాపురం, నర్సంపేట, శ్రీ సంతోషి మాతా దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర శ్రావణ పౌర్ణమి /రాఖి పౌర్ణమి ఈ నెల 19వ తేదిన సోమవారం శ్రీ సంతోషిమాత జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ గట్టు నారాయణ చార్యులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సర్వాపురం శ్రీ సంతోషిమాత సన్నిధిలో సంతోషిమాత, మరియు హైగ్రీవ స్వామి వారి జన్మ దినోత్సవ వేడుకలు ఉ.8గం.లకు పంచామృతాభిషేకం పుష్పార్చానలు, కుంకుమార్చానలు, హైగ్రీవ స్వామి కి తులసితో, లక్ష్మీ మాతకు కుంకుమతో అర్చనలు, వికాస తరంగిని శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణములు చేయబడును.అనంతరం హెూమాములు మొదటగా గణపతి హెూమం సంతోషిమాత హెూమం శ్రీ హయగ్రీవ లక్ష్మీ హెూమం జరుపబడును కావున భక్తులు సకాలంలో విచ్చేసి హెూమం ఫలితం పొందగలరు సాయంత్రం జన్మదిన వేడుకలలో భాగంగా డోలా సేవలు ( ఉయ్యాల సేవ ) జరుపబడును.ఆసక్తి గల భక్తులు సకాలంలో పూజకు విచ్చేసి ఆ సంతోషిమాత, లక్ష్మీ మాత, హైగ్రీవ స్వామి ల కృపకు పాత్రులు కాగలరు.అనంతరం చక్రహారతి, మంత్రపుష్పం,తదుపరి గురువు గారు, దేవి ఉపాసకులు శ్రీ గట్టు నారాయణచార్యులు అర్చకులు ఆశీర్వచనములు ఇవ్వబడును.తదుపరి తీర్థ గోష్టి, ప్రసాదములు ఇవ్వబడును,దేవి ఉపాసకులు శ్రీ గట్టు నారాయణచార్యులు అర్చకులు ఒక ప్రకటలో తెలిపారు.



# డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

**- సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి**
**- పునఃర్జన్మను ఇస్తున్న డాక్టర్లను కాపాడుకోవాలి**
**- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి**
**- వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి - లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోత్ ప్రవీణ్ నాయక్**

**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు17:** ఈ నెల ఆగస్టు 9వ తారీఖున పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది అగాంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని లైవ్ డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోత్ ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు.శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా లంబడి ఐక్యవేదిక అసెంబ్లీ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ..రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దిశా, నిర్భయ,ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పునఃర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు.ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతూన్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని పేర్కొన్నారు. విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు.హత్యాచారం చేసిన నిందితులకు వేరే వారు ఎవరు అమ్మాయిలపైన మహిళలపైన అత్యాచారం చేస్తే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ప్రభుత్వం ఈ కేసును సిబిఐ కి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థి పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని అన్నారు.అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేశారు.



# మహిళా డాక్టర్ దారుణ హత్యను నిరసిస్తూ బందు పాటించిన డాక్టర్లు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, ఆగస్టు17:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కలకత్తా లో మహిళా డాక్టర్ దారుణ హత్యను ఖండిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా పట్టణం లో ప్రముఖ సీనియర్ డాక్టర్ కే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎంఏ, తొర్రూర్ శాఖ ఆధ్వ ర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ లో తొర్రూర్ డాక్టర్స్ అసోసియే షన్ ప్రతినిధులు స్థానిక డాక్టర్లు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ ర్యాలీ స్థానిక పోలీస్ కంట్రో ల్ రూమ్ నుండి ప్రారంభమై గాంధీ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా డాక్టర్స్ కొత్త యాదగిరి రెడ్డి,పి.రాంనర్స యృ,బోడ కిరణ్ తదితరులు మాట్లాడుతూ..మహిళా ముఖ్యమంత్రి గా ఉన్న రాష్ట్రం లో కలకత్తా లో పీజీ డాక్టర్ పై అత్యాచారం కు పాల్పడి హత్య కావింపబడటం దురదుష్ట సంఘటన అని వైద్యుల మనసు కలచివేసిందని రోజు రోజుకు అత్యాచారాలు జరుగు తున్నాయని మనుషుల ప్రాణాలు రక్షించే వైద్యులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేసారు తాము 24 గంటలు వైద్య సేవలు నిలిపి వేసి నిరసన వ్యక్తం చేస్తున్నా మని ప్రైవేట్ డాక్టర్లు తెలిపా రు.కేవలం అత్యవసర చికిత్స సేవలు అందిస్తున్నమన్నారు.మహిళా డాక్టర్ దారుణ హత్య ను చేసిన ఘటన పై విచారణ చేసి దోషులను ప్రభుత్వం కఠి నంగా శిక్షించాలని వైద్యులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యులు డాక్టర్ కొత్త యాదగిరి రెడ్డి రాం నర్సయ్య స్వరూప్ కుమార్ భూక్యా అనిల్ బోడ కిరణ్ నాయక్ వినీల్ సునీల్ సురేష్ నాగ కార్తీక్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణీ చేసిన రమేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఇంటి వద్ద బాధితులకు మరియు ఆయ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులకు 28 చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిదినుండి మొత్తం తొమ్మిది లక్షల 58 వేల రూపాయలు నర్సింహుల పేట మండలానికి వచ్చినట్టు వారు వెల్లడించారు. పేదల పాలిట సిఎంఆర్ఎఫ్ ఒక వరమని వారన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు నేరుగా ప్రతి అభివృద్ధి పథకాన్ని ప్రజాపాలన దృష్టిలో ఉంచుకొని ప్రజల వద్దకే అందజేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ మధు ఉప్పలయ్య ఐలయ్య బీసీ సెల్ అధ్యక్షుడు వెంకన్న, దోమల యాదగిరి శంకర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నేతలు పొన్నం శ్రీకాంత్, ఉపేందర్ గౌడ్, నాగరాజు కాస యాకాన్న అనిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులు అందరికీ గడువులోపు రుణమాఫీ చేయాలి

**- మాజీ మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రవి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు17:** రాష్ట్రంలో అర్హులైన రైతులు అందరికీ ఇచ్చిన మాట ప్రకారం, చెప్పిన గడువులోపు రుణ మాఫీ చేయాలని నర్సింహులపేట మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. 46శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందని, 54శాతం రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు.పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెబుతుంది. రుణమాఫీ పూర్తయిందని ఖమ్మంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రూ. 31వేల కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉందని చెప్పి.. రూ. 17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేయడం ఏమిటని మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవి నాయక్ ప్రశ్నించారు.ఏ రకంగా రుణమాఫీ చేశామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. ఇంకా 54శాతం మంది రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. రూ.14వేల కోట్లు కోతపెట్టారని విమర్శించారు.తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి రైతులను అడుగుదాం. రుణమాఫీ పూర్తిగా అయ్యిందో లేదో రైతులే చెబుతారని మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవి నాయక్ అన్నారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలి

**- సిఐటియు ఆద్వర్యంలో ఎంపీడీఓకు వినతి పత్రం ఆందజేత**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు17:** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో బాలరాజుకు వినతి పత్రం అందజేశారు.శనివారం ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ...నెల్లికుదురు మండలంలో ఉండబడిన గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేసి కార్మికులకు అందజేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీలో నాలుగు నుండి ఐదు నెలల వరకు జీతాలు పెండింగ్లో ఉన్నాయని వారు గ్రామంలో నిత్యం పని చేస్తున్న వారికి జీతాలు రాకపోవడం వలన వారి కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా వారికి రావలసిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనియెడల గ్రామపంచాయతీ కార్మికులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెరుమాండ్ల తిలక్ బాబు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య ,మయ్య రాము రామ్ కోటి, హెచ్ మల్లయ్య ఇద్దయ్య ,వెంకన్న ,సైదులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**- వైద్యా సిబ్బందికి మద్దతు తెల్పిన సిపిఎం నాయకులు**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు17:** విధి నిర్వహణలో ఉన్న జూనియర్ డాక్టర్ మౌమిత ను ముష్కరులు గ్యాంగ్ రేప్ చేసి హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల శాఖ డిమాండ్ చేశారు.శనివారం విధి నిర్వహణలో ఉన్న జూనియర్ డాక్టరు మౌమిత ను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేయడాని నిరసిస్తూ దేశ వ్యాప్త బందులో భాగంగా స్థానిక వైద్య సిబ్బందికి మద్దతు తెల్పిన అనంతరం సిపిఎం మండల కార్యదర్శి బైస స్వామి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్ల మాన,ప్రాణాలకు రక్షణ లేకపోవడం 78 సంవత్సరాల స్వతంత్ర భారతావనికి అర్థం లేదనికోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఎంతోమంది దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన మహిళా డాక్టర్ల పట్ల ఇంత హేయంగా ప్రవర్తించిన ముష్కర్లను కఠినంగా శిక్షించాలని ఉద్యమిస్తున్న దేశ ప్రజలందరికీ, డాక్టర్లకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి తూటీ వెంకట్ రెడ్డి సిపిఎం నాయకులు చిర్ర వెంకన్న చిర్ర శ్రీనివాస్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్వచ్ఛందంగా బందు పాటించిన వ్యాపారస్తులు

**- హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు17:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తొర్రూర్ పట్టణంలో హిందూ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాడుల్లో మరణించిన హిందువులకు మద్దతుగా హిందూ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణ బంద్ కు పిలుపు ఇవ్వడం తో ఆయా సంఘల బాధ్యులు ఉదయం నుండి పట్టణం లో తిరుగుతూ పటిష్టంగా బంద్ నిర్వహించారు వ్యాపారస్తులు బంద్ పాటించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.... బంగ్లాదేశ్లో మైనార్టీగా ఉన్న హిందువులపై మూకుమ్మడి దాడులు చేస్తూ మారణకాండ సృష్టించారని హిందువులు తమ ఐక్యత చాటాల్సిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు. హిందూ ఐక్య వేదిక పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా శనివారం వ్యాపార సంస్థలు హెూటల్లు బంధుచేసి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చలువాది సత్యనారాయణ కస్తూరి పులేందర్ కొలుపుల శంకర్ కాగు నవీన్ ఇమ్మడి రాంబాబు అలిషేరు రవి రాజస్థాన్ యువ మంచ్ నాయకులు కేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా అమ్మ ఆదర్శ కమిటీలు




- విద్యార్థుల సంఖ్య ను పెంచడానికి ప్రత్యేక కార్యచరణ
- ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతుల రూపకల్పన
- ఉత్తమ విద్య బోధనలో ఉపాధ్యాయుల కృషి విశేషం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు17:** ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానం తో పాటు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన విద్య బోధన వసతుల రూపకల్పన లాంటివి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ దర్శ కమిటీలు ఉపాధ్యాయులు సహకారంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను వీలైనంత గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తుందని విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఉచిత విద్యా విధానాన్ని మరింత మెరుగైన సౌకర్యాలతో మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థుల అభ్యున్నతికి సైతం తోడ్పాటునందించేందుకు ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల్లో అమ్మా ఆదర్శ కమిటీలు రానున్న రోజుల్లో ప్రభుత్వ బడులకు మార్గదర్శకాలు అవుతాయని ఆశిస్తున్న వారు లేకపోలేదు ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నా ఎక్కువ ఉన్నా ప్రభుత్వ పాఠశాలలో విద్యా అందరికీ అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రతి ప్రభుత్వ బడికి తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఉండాలన్న లక్ష్యంతో రానున్న రోజుల్లో విద్యార్థుల సంఖ్యను కూడా పెంచేందుకు ప్రభుత్వం ముందకు పోతుండడం కమనార్హం.**ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిందే:** విద్యార్థులకు తల్లిదండ్రులకు స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను ఆవశ్యకతను గుర్తించే విధంగా తమ పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విధంగా ఉపాధ్యాయ వర్గంతో పాటు ఆదర్శ కమిటీలు కూడా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తూ ప్రస్తుత రాబోవు విద్య సంవత్సరానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలకలాడే విధంగా ఉండడానికి ప్రయత్నాలు ప్రారంభించారు ఈ విద్యా సంవత్సరమే ప్రారంభమైన అమాదర్శ కమిటీలు వచ్చే విద్యా సంవత్సరానికి తమ పూర్తి కార్యాచరణను సఫలీకృతం చేసిందని ఆశిస్తున్న వారు లేకపోలేదు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం స్కూల్ యూనిఫార్మ్ క్రీడా సామాగ్రి విద్యుత్ సౌకర్యం డిజిటల్ తరగతులు లాంటి అనేకమైన వినూత్నమైన ఉపకరణాలతో సౌకర్యవంతమైన తరగతుల రూపకల్పన పారిశుద్ధ్య విధానంతో పాటు నాణ్యమైన విద్యనందించేందుకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల యొక్క ఆవశ్యకతను గుర్తించే విధంగా అమ్మ ఆదర్శ కమిటీలు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులను స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తుండడం విశేషం.**విద్యార్థుల తల్లిదండ్రులు పునరాలోచించాలి:**విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత పరిజ్ఞానం కలిగినటువంటి బోధకుల చేతిలో పెట్టకుండా చాలావరకు తమ ఆర్థిక స్తోమత అనుగుణంగా ప్రవేట్ పాఠశాల పాఠశాలకు పంపిస్తునడం శోచనీయం ఏదేమైనా రాజకీయాలకతీతంగా స్థానికంగా ఉన్న వివిద వర్గాల వారి సహాయ సహకారాలతో క్షేత్రస్థాయిలో వాస్తవికత పరిశీలన ప్రభుత్వ పాఠశాల యొక్క ఆవశ్యకత గుర్తించి తమ పిల్లల విద్య భవిష్యత్తును రూపొందించుకోవడంలో విద్యార్థుల తల్లిదండ్రులు పునరాలోచించవలసి ఉంటుందేమో అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభమైన అమ్మ ఆదర్శ కమిటీలు ఉపాధ్యాయుల పరస్పర సహాయ సహకారంతో రాబోవు రోజుల్లో పాఠశాలలో అవసరమైన మేరకు మౌలిక వసతుల రూపకల్పనతో పాటు విద్యార్థుల సంఖ్య కచ్చితంగా పెంచే అవకాశం ఉంటుంది. ( దాడిశెట్టి )



# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలి

- తాహసిల్దార్ పీవీ రామకృష్ణకి అఖిలపక్షాల ఆధ్వర్యంలో వినతి పత్రం అంతజేత



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు17:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 254 సర్వే నెంబర్లు లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి నుండి స్వాధీనం చేసుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆ భూమిని పరిశీలించి ఆ ప్రభుత్వ భూములో తిరుమలాయపాలెం మండలంకు వచ్చిన ఐటిఐ కాలేజ్ నిర్మించాలని వారి డిమాండ్ చేయడం జరిగింది.అనంతరం శనివారం ఎమ్మార్వో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి భూమిని కబ్జా చేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటానని ఆ భూమిలో బోర్లు బాధించి బాతిన ఫెన్సింగ్ ని తీసివేసి ప్రభుత్వ కాలేజీ ఐటిఐ కాలేజ్ ని నిర్మించే విధంగా చర్య తీసుకుంటామని అఖిలపక్ష నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ ఆక్రమిత భూములో ఐటిఐ కాలేజీ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని ఎడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించాల్సి వస్తుందని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు,మట్టే నాగేశ్వర రావు, అసెంబ్లీ ప్రధాన కారదర్శి బీఎస్పీ కొమ్ము పూలే మ,టిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ, మండల సంయుక్త కార్యదర్శి పోలేపొంగు వెంకటేశ్వర్లు, గుగ్గిల అశోక్,ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి బాబు, మేఘరాజు మహేష్ బాబు ,కొమ్ము నాగేశ్వరరావు, వెంకటేష్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లర్ బజరంగ్ పునియా దుశ్చర్య

- జాతీయ జెండా పోస్టర్‌పై కాళ్లుపెట్టిన పునియా



రెజ్లర్ బజరంగ్ పునియా తీరు విమర్శల పాలైంది. సోషల్ మీడియా వేదికగా రెజ్లర్ తీరును తీవ్రంగా తప్పుపడుతున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో రజతం పతకం కోల్పోయి.. తీవ్ర మనస్తాపంతో వినేష్ ఫోగట్ భారత్‌కు తిరిగొచ్చింది. శనివారం ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. అక్కడ సాటి క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆమెకు స్వాగతం పలికారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే వినేష్ ఫోగట్‌ను ఓపెన్ టాప్‌లో ర్యాలీగా తీసుకెళ్తుండగా సాటి రెజ్లర్ బజరంగ్ పునియా.. కారు కేబిన్‌పై ఉన్న జాతీయ జెండాపై కాళ్లు వేశారు. చూడకుండా వేశారో.. తొందరపాటులో అలా జరిగిందో తెలియదు గానీ%ొ% ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జాతీయ జెండాను అవమానించారంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. పునియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో వినేష్ ఫోగట్ మహిళల 50 కేజీల ఈవెంట్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 100 గ్రాముల అధిక బరువు ఉన్న కారణంతో ఆమె అనర్హతకు గురైంది. దీంతో బంగారు పతకం మిస్ అయ్యానంటూ ఆవేదన వ్యక్తం చేసింది. కనీసం సిల్వర్ ఇవ్వాలని కాస్(%జూూ%)ను అభ్యర్థించింది. కానీ అందుకు నిరాకరించారు. వినేష్‌కు భారతీయులంతా అండగా నిలిచారు.

# వయోవృద్ధుల ఆరోగ్య శిబిరం సదస్సు




- సీనియర్ వైద్యాధికారి ఆయుర్వేద వైద్యశాల తొర్రూర్: డాక్టర్ పి కిరణ్ కుమార్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు17:** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూరు వారి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ తొర్రూర్ వారి సహకారంతో పోలీస్ స్టేషన్ పక్కన గల తొర్రూర్ లయన్స్ భవన్ నందు వయోవృద్ధుల ఆరోగ్య శిబిరం నిర్వహించబడినది.ఈ శిబిరంలో 106 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు.ఈ శిబిరంలో అందరికీ షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. మరియు మిగతా అన్ని జబ్బులకు ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది.ఈ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ రామచంద్రయ్య, సమాజానికి ఆయుర్వేదం ఆవశ్యకత గురించి వివరించారు. తొర్రూర్ ఆయుర్వేద వైద్యశాల సేవలను కొనియాడారు.దుష్పరిణామాలు లేనటువంటి ఉచితంగా లభిస్తున్నటువంటి ఆయుర్వేద మందుల ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందిగా శిబిరానికి విచ్చేసిన వారందరికీ తెలియజేశారు. వీరితో బాటుగా శిబిరంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు నవీన్, రమేష్, శంకర్ లు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజలింగం,సరేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఆయుర్వేద వనమూలికల గురించి ఆయుర్వేదం గొప్పతనం గురించి ఆయుర్వేద జీవన విధానం గురించి సభికులకు ఆయుర్వేద వైద్యశాల తొర్రూరు సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్ తెలియజేశారు.తొర్రూరు ఆయుర్వేద వైద్యశాల సేవలను అందరూ వినియోగించుకోవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో వారితో బాటుగా డాక్టర్ రవికుమార్ మరియు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రవణ్ కుమార ఫార్మసిస్టులు కిషన్ రమేష్ ఆప్తాల్మిమిక్ అసిస్టెంట్ బాలాజీ సిబ్బంది ఐలయ్య తదితరులు తమ సేవలు అందించారు. శిబిరానికి వచ్చిన అందరికీ మంచినీరు అల్పాహారాలు అందజేశారు.ఈ శిబిరం విజయవంతమైనందుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# రిటైర్మెంట్ పై వినేశ్ ఫోగట్ యూటర్న్..!

వినేష్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ఒక అడుగు దూరంలో పోయింది. ఫైనల్‌కు ముందు 100 గ్రాములు ఎక్కువ బరువు కలిగి ఉండటం వల్ల ఆమెపై అనర్హత వేటు వేశారు. దీంతో.. వినేశ్ ఫైనల్ ఆడలేకపోయింది. ఫైనల్ కు ముందు రోజు రాత్రి బరువు తగ్గేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండాపోయింది. బరువు తగ్గేందు కోసం రక్తం తీశారు. జుట్టు కత్తిరించారు. చాలా గంటలు వ్యాయామం చేసింది. అయినప్పటికీ.. 100 గ్రాములు ఎక్కువగానే ఉంది. దీంతో.. ఒలింపిక్స్‌లో పతకం సాధించాలనే తన కల చెదిరిపోయిన తర్వాత వినేశ్ రిటైర్మెంట్ ప్రకటించింది. అయితే.. తాజాగా వినేశ్ ఫోగట్ తన రిటైర్మెంట్ పై శుభవార్త చెప్పింది. తన ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, శుక్రవారం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేసింది. రెజ్లింగ్‌లో పునరాగమనం చేయబోతున్నట్లు ఒక హింట్ ఇచ్చింది. 2032 వరకు ఆడాలనుకున్నట్లు వినేశ్ చెప్పింది. వినేష్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో “నా టీమ్‌కి, నా తోటి భారతీయులకు మరియు నా కుటుంబానికి, మేము పని చేస్తున్న, సాధించాలనుకున్న లక్ష్యం అసంపూర్తిగా మిగిలిపోయినట్లు అనిపిస్తుంది. ఎప్పటికీ ఇలా జరగదు. అన్ని విషయాలు ఎప్పుడు ఒకేలా ఉండకపోవచ్చు. నేను 2032 వరకు ఆడగలుగుతాను, నాలో పోరాటం, కుస్తీ ఎప్పుడూ ఉంటుంది.” అని పోస్ట్ లో పేర్కొంది.



# ప్రభాస్‌తో హను రాఘవపూడి మూవీ

**- పూజా కార్యక్రమాలతో ప్రారంభం**



వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్

**- 14 ఏళ్ల తరవాత రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్య**

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు. నా హోం టౌన్‌కు వచ్చినట్లు అనిపిస్తోంది. మీ అందరినీ చూస్తుంటే ఆనందంగా ఉంది. భారతీయ చిత్రపరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉంది. మీ అందరి వల్లే ఇది సాధ్యమైంది. ఈ ఈవెంట్ ఎప్పటికీ ప్రత్యేకమే' అని చెప్పారు. ఆస్ట్రేలియాలో మన జాతీయ జెండాను ఎగురవేసిన రామ్ చరణ్.. అక్కడ అభిమానులతో కలిసి ఫొటోలు దిగారు. వాళ్లతో కలిసి సరదాగా సమయాన్ని గడిపారు. ప్రస్తుతం ఈ హీరో 'గేమ్ ఛేంజర్' తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో ఇది రానుంది. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.



# 22 నుంచి ఓటిటిలోకి కల్కి




ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

# మాస్ హీరోగా కనిపించడమే ఇష్టం అంటున్న నాని




పక్కింటి కుర్రాడిలా కనిపించే నాని అష్టా చమ్మా చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు. ఆ తరువాత, ఈగ చిత్రంతో ఏకంగా దర్శకధీరుడు రాజమౌళి చిత్రంలో నటించే ఛాన్స్‌ను కొట్టేశాడు. ఆ తరువాత నానికి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఎవడే సుబ్రమణ్యం, భీమిలి కబడ్డి జట్టు, అలా మొదలైంది, పిల్లా జమీందార్, భలే భలే మగాడివోయ్,జెర్సీ, నేనులోకల్, ఎమ్‌సీఏ, నిన్నుకోరి, శ్యామ్ సింగరాయ్, దసరా వంటి విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు.ఆయన ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం చిత్రంలో నటిస్తున్నాడు.. ఈ నెలలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేచురల్‌స్టార్‌గా పక్కింటి కుర్రాడిగా కనిపించే నానికి లవ్‌స్టోరీస్, ఫ్యామిలీఎంటర్‌టైనర్ చిత్రాలే ఇప్పటి వరకు హిట్స్‌ను తీసుకొచ్చాయి. అయితే నానికి మాత్రం తను మాస్ హీరోగా మాస్ ఎంటర్‌టైనర్ సినిమాలు చేయాలని కోరిక. అందుకే ఆ తరహా సినిమాలు వీ, దసరా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలను చేసి తన కోరిక తీర్చుకున్నాడు. అయితే ఆ చిత్రాలు నానికి అంతగా సంతృప్తి నివ్వలేదు. అందుకే సరిపోదా శనివారం తరువాత వరుసగా మూడు మాస్ సినిమాల్లో నాని కనిపించబోతున్నాడు. ప్రస్తుతం హిట్ 2 చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపిస్తున్న నాని త్వరలో మరో రెండు చిత్రాల్లో మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న నాని ఆ తరువాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించాడు. ప్రస్తుతం సుజిత్ పవన్‌కళ్యాన్‌తో ఓజీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా తరువాత నానితో చేయబోయే సినిమా వుంటుంది. అయితే ఈ చిత్రంలో నాని ఫెరోషియాస్, యాంగ్రిమెన్‌గా ఫుల్ మాస్ హీరోగా కనిపించబోతున్నాడట. ఈ విషయాన్ని నానినే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అంతేకాదు తనను ఇలా ఓ మాస్ హీరోగా చూడాలన్న తన అభిమానుల కోరిక కూడా ఈ సినిమాతో తీరబోతుందని అంటున్నాడు నాని.

# థియేటర్లకు రాకుండా చేస్తున్నాం

**- దిల్‌రాజు ఆసక్తికర వ్యాఖ్యలు**



ప్రేక్షకులు థియేటర్స్‌కు రాకుండా మేమే చెడగొట్టామని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అన్నారు. నాలుగు వారాలకే సినిమాను ఓటీటీలోకి తీసుకురావడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్యానించారు. ఎప్పటి కప్పుడు పరిశ్రమలోని పరిస్థితులను అంచనా వేస్తూ, అందుకు తగినట్లు సినిమాలు నిర్మించే వారిలో దిల్‌రాజు ఒకరు. తాజాగా ఓటీటీలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్‌టాపిక్ అయ్యాయి. 'రేవు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కొత్తవాళ్లతో సినిమాలు తీసే పక్రియ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, 99శాతం ఫెయిల్ అవుతాయి. ఒకశాతం మాత్రమే సక్సెస్ రేట్. కెరీర్ తొలినాళ్లలో నేను సినిమాలు తీసేటప్పుడు నా సినిమాకు ఆడియన్స్ ఎలా వస్తారు? ఇంకా ఏమేం యాడ్ చేయాలి? అనుకుంటూ తీసేవాడిని. సినిమా తీయడం ఈ రోజుల్లో గొప్ప కాదు. ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి ఆ మూవీని చూడటమే బిగ్ ఛాలెంజ్. మేము తీసిన 'బలగం', 'కమిటీ కుర్రోళ్ళు' నెమ్మదిగా మౌత్ టాక్ ద్వారా ప్రేక్షకులకు చేరాయి. అదే సమయంలో సినిమా బాగుందని రివ్యూలు ఇవ్వడం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. అసలు ప్రేక్షకులను చెడగొట్టింది మేమేలెండీ.. 'మీరు ఇంట్లో కూర్చోండి. నాలుగు వారాల్లో ఓటీటీకి తెస్తాం' అని థియేటర్‌కు రాకుండా చేసుకున్నాం. ఈ సినిమా (రేవు) చూసి నేను కూడా రివ్యూ ఇస్తా (నవ్వులు). మంచి సినిమా.. అదీ చిన్న మూవీ అయితే, ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి' అని దిల్‌రాజు అన్నారు. ప్రస్తుతం దిల్‌రాజు వ్యాఖ్యలపై అటు ఇండస్ట్రీతో పాటు, ఇటు సామాజిక మాధ్యమాల వేదికగానూ చర్చ జరుగుతోంది. కరోనా తర్వాత వందల చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. థియేట్రికల్ రన్ బాగున్న సినిమాలు కూడా ముందుగానే స్ట్రీమింగ్‌కు వచ్చేశాయి. సినిమా విడుదలకు ముందే ఓటీటీ సంస్థలతో చిత్ర బృందాలు చేసుకున్న ఒప్పందాల కారణంగా రాక తప్పని పరిస్థితి. 'సలార్', 'టిల్లు స్క్వేర్', 'ది ఫ్యామిలీ స్టార్' వంటి చిత్రాలన్నీ జయాపజయాలతో సంబంధం లేకుండా త్వరగా ఓటీటీ బాటపట్టాయి. ఈ ఏడాది 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ'లు మాత్రం ఓటీటీలోకి వచ్చేందుకు కనీసం 50 రోజులు ఆగాయి. మరోవైపు ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి సినిమా చూసే పరిస్థితులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. టికెట్ ధరలు, పార్కింగ్ వసూళ్లు, తినుబండారాల ధరలు వెరసి నలుగురున్న కుటుంబ సినిమా చూడాలంటే తక్కువలో తక్కువ రూ.2వేలు ఖర్చు చేయాల్సిందే. వీటిని నియంత్రిస్తే, ప్రేక్షకుడు కచ్చితంగా థియేటర్‌కు వస్తాడన్నది సామాన్యుడి మాట. కనీసం 50రోజులు పూర్తయిన తర్వాతే ఓటీటీలో వచ్చేలా ఒప్పందం చేసకుంటున్నాయి. తాజాగా తమిళ చిత్ర నిర్మాతల మండలి కూడా కీలక నిర్ణయం తీసుకుంది. అగ్ర కథానాయకులకు సంబంధించిన ఏ సినిమా అయినా విడుదలైన తేదీ నుంచి 8 వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించింది. మలయాళంలోనూ ఇలాంటి చర్యలకు శ్రీకారం చుట్టారు.

# 500మంది ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టులు.. వీరమల్లు పోరాటాలు

పవన్‌కల్యాణ్ 'హరిహరవీరమల్లు'కు చెందిన కీలకమైన అప్‌డేట్ వచ్చేసింది. ఈ నెల 14 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించినట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో స్టంట్ కొరియోగ్రఫర్ సిల్వ నేతృత్వంలో భారీ యుద్ధ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు వారు తెలిపారు. ఈ చిత్రీకరణలో దాదాపు 500మంది ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారని, మరికొద్దిరోజుల్లో పవన్‌కల్యాణ్ కూడా షూటింగ్‌లో పాల్గొంటారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. మునెపెన్నడూ చూడని విధంగా ఓ అద్భుతమైన యోధుడిగా పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని, ఆయన కెరీర్‌లోనే తొలి ఫిక్షనల్ మూవీ ఇదని, అన్ని కార్యక్రమాలనూ త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే 'హరిహరవీరమల్లు పార్ట్ 1'ను విడుదల చేస్తామని జ్యోతికృష్ణ తెలిపారు. బాబీడియోల్, అనుపమ్‌ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: ఎ.దయాకర్‌రావు, సమర్పణ: ఏ.ఎం. రత్నం, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

